కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా

కడ్తాల్, నవంబర్ 17: కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. మండల కేంద్రంలో సింగిల్‌విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న వరి కొనుగోలు కేంద్రాన్ని, సోమవారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ధాన్యం ఏ గ్రేడ్ రకానికి క్వింటాల్‌కు రూ.2,320, బీ గ్రేడ్ రకానికి రూ.2,300 మద్దతు ధర నిర్ణయించిందన్నారు. అదే విధంగా సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ ప్రకటించిందని తెలిపారు. కార్యక్రమంలో సింగిల్‌విండో వైస్ చైర్మన్ సత్యం, పీఏసీఎస్ డైరెక్టర్ వీరయ్య, సీఈవో దేవేందర్ పాల్గొన్నారు.

హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

ఆమనగల్లు, నవంబర్ 17: సంఘటిత, అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న హమాలీలందరికీ పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా, పెన్షన్ సౌకర్యాలు కల్పిస్తూ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు మల్లెపాక వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆమనగల్లు మండల కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో ఆదివారం నాలుగు మండలాల హమాలీ కార్మికుల సమావేశం సీఐటీయూ ఆమనగల్లు ఏరియా కన్వీనర్ పెంటయ్య ఆధ్వర్యంలో జరిగింది. సమావేశానికి తెలంగాణ ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు మల్లెపాక వీరయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మానిఫెస్టోలో హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వం హమాలీలను నాల్గో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో నాలుగు మండలాల హమాలీ కార్మికులు రమేశ్, కృష్ణయ్య, శక్రు నాయక్, రాములు, జనార్దన్, అశోక్, రామచందర్, చంద్రయ్య, జంగయ్య పాల్గొన్నారు.

మైసమ్మ తల్లిని దర్శించుకుంటున్న భక్తులు అమ్మవారు

వైభవంగా మైసిగండి మైసమ్మ జాతర

కడ్తాల్, నవంబర్ 17: జిల్లాలోనే ప్రసిద్ధిగాంచిన కడ్తాల్ మండలంలోని మైసిగండి మైసమ్మ అమ్మవారి జాతర వైభవంగా కొనసాగుతున్నాయి. ఆదివారం అమ్మవారిని భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా నిర్వాహకులు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో సిబ్బంది యాదగిరిస్వామి, కృష్ణ, రాములు, చంద్రయ్య, వెంకటేశ్, శ్రీనివాస్, విజయ్, మహేశ్, హర్షవర్ధన్, రామకృష్ణ, బీబీ చారి పాల్గొన్నారు.

ఆకట్టుకున్న పెద్ద రథోత్సవం

ఉత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి పెద్ద రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వివిధ రకాల పూలతో ప్రత్యేకంగా అలంకరించిన పెద్ద తేరులో అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ఉంచి ఆలయ అర్చకులు ఆలయ పరిసరాల్లో ఊరేగించారు. తేరును లాగడానికి యువకులు, భక్తులు పోటీ పడ్డారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పోలీసులు బందోబస్తును ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో స్నేహలత, ఆలయ చైర్మన్ శిరోలీపంతూనాయక్, తహసీల్దార్ జ్యోతి, ఆలయ నిర్వాహకులు భాస్కర్‌నాయక్, అరుణ్‌కుమార్, టీపీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, నాయకులు గణేశ్‌గౌడ్, జవహర్‌నాయక్, అమ్యానాయక్, లక్ష్మణ్, కిషన్, హీరాసింగ్, ఆలయ అర్చక సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయ ఆవరణలో వెలసిన బొమ్మల దుకాణాలు

ఆలయ ఆవరణలో తేరు లాగుతున్న భక్తులు, యువకులు

ఘనంగా మల్లన్న బోనాలు

షాబాద్, నవంబర్ 17: షాబాద్ మండలంలోని హైతాబాద్ గ్రామంలో మల్లన్న బోనాల ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆదివారం గ్రామస్తులంతా మల్లన్న ఆలయం వద్ద పూజలు చేశారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య మల్లన్నస్వామి కల్యాణాన్ని జరిపించారు. సాయంత్రం మహిళలు బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా వెళ్లారు. ఉత్సవాల్లో పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో కురుమ సంఘం రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి సూద యాదయ్య, గ్రామస్తులు రాజుగౌడ్, కుమార్, మాజీ సర్పంచులు శేఖర్, దర్శన్, శంకర్, శేఖర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

షాబాద్ మండలం హైతాబాద్ లో మల్లన్న బోనాల ఊరేగింపు చేపడుతున్న మహిళలు

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

యాచారం, నవంబర్17: చెట్ల కొమ్మల తొలగింపు, విద్యుత్ మరమ్మతుల దృష్ట్యా మండలంలోని మల్కీజ్‌గూడ, మాల్ పరిసర ప్రాంతాల్లో సోమవారం విద్యుత్‌ను నిలిపివేయనున్నట్లు ఇన్‌చార్జి ఏఈ జీవన్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మల్కీజ్‌గూడ, మొగుళ్లవంపు వ్యవసాయ పొలాలకు, మాల్ పరిసరాల్లోని పరిశ్రమలకు విద్యుత్‌ను నిలిపివేయనున్నట్లు ఆయన తెలిపారు. విద్యుత్ వినియోగదారులు, రైతులు విద్యుత్ సిబ్బంది, ఇంజినీర్లకు అన్ని విధాలుగా సహకరించాలని ఆయన కోరారు.

ఆర్థిక సాయం అందజేత

చేవెళ్ల రూరల్, నవంబర్ 17 : చేవెళ్ల మండల పరిధి రామన్నగూడ గ్రామానికి చెందిన నూతన వధువు మానస వివాహానికి పర్మన్న చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పెద్దొళ్ల దయాకర్ రూ.25 వేల ఆర్థిక సాయాన్ని ట్రస్ట్ తరపున ఆదివారం నూతన వధువుకు అందజేశారు.

మద్యం దుకాణంలో చోరీ

ఆమనగల్లు, నవంబర్ 17: ఆమనగల్లు పట్టణంలోని కల్వకుర్తి రోడ్డులో గల శ్రీనివాస వైన్ షాప్‌లో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. శనివారం రాత్రి దుకాణ నిర్వహకులు రోజు మాదిరిగానే దుకాణాన్ని మూసివేసి వెళ్లారు. దొంగలు దుకాణంపై భాగంలోని రేకులను కత్తిరించి దుకాణంలోనికి ప్రవేశించి కౌంటర్‌లో ఉన్న రూ. 50వేల నగదు, 5లీటర్ల మద్యం బాటిళ్లు చోరీకి గురైనట్లు దుకాణ యజమాని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. సంఘటన స్థలాన్ని ఆదివారం క్లూస్ టీం, ఫింగర్ ప్రింట్ ,స్థానిక పోలీసులు సందర్శించి వివరాలు సేకరించారు.

1న చలో మాలల సింహగర్జన

షాద్‌నగర్, నవంబర్17: ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ మాలల ఐక్యతను చాటేందుకు వచ్చే నెల 1న చలో హైదరాబాద్ మాలల సింహ గర్జన బహిరంగ సభను నిర్వహిస్తున్నామని మాల మహానాడు, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర నాయకుడు నర్సింహ్మయ్య, జిల్లా నాయకులు మహేశ్‌మాల, మహేందర్ మాలలు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. షాద్‌నగర్ పట్టణంలోని సాయిరాజ ఫంక్షన్ హాల్‌లో సింహ గర్జన సభపై మాలమహానాడు నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించామని పేర్కొన్నారు. హైదరాబాద్ పరేడ్ మైదానంలో భారీ బహిరంగ సభ ఉంటుందని, ఈ సభను విజయవంతం చేసేందుకు గ్రామాల్లోని మాలలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు.

రేపటి నుంచి కంటి వైద్య శిబిరం

ఆమనగల్లు, నవంబర్ 17: ఆమనగల్లు మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మి గార్డెన్‌లో ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 19 నుంచి 27 వరకు ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మెగా వైద్య శిబిరం కంటి వైద్య నిపుణులు శంకర నేత్రాలయం ఆధ్వర్యంలో కంటి పరీక్షలతో పాటు, తదితర సర్జరీలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ శిబిరం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు ఉంటుందని తెలిపారు.

పద్మశాలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా నరసింహులు



నరసింహులుకు నియామక పత్రం అందజేస్తున్న సంఘం జిల్లా అధ్యక్షుడు సుధాకర్ రావు

షాబాద్, నవంబర్ 17: పద్మశాలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా మునగపాటి నరసింహులును నియమించినట్లు సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మచ్చ సుధాకర్‌రావు తెలిపారు. ఆదివారం నగరంలో పద్మశాలి సంఘం జిల్లా సమావేశం నిర్వహించారు. అనంతరం సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా షాబాద్ మండలంలోని సర్దార్‌నగర్ గ్రామానికి చెందిన మునగపాటి నరసింహులును నియమిస్తూ పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పద్మశాలీల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. పద్మశాలీలు రాజకీయంగా, ఆర్థికంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లాలోని ఆయా మండలాల పద్మశాలీ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి క్రీడా పోటీలకు గురుకుల విద్యార్థిని ఎంపిక

వైష్ణవి

మొయినాబాద్, నవంబర్ 17 : మండల పరిధిలోని తోలుకట్టా సమీపంలో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ చేవెళ్ల గురుకుల బాలికల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న ఎస్ వైష్ణవి జాతీయస్థాయి క్రీడలకు ఎంపికైంది. ఈ నెల 15న ఖమ్మంలో రాష్ట్రస్థాయి 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీల్లో అండర్-14 బాలికల విభాగంలో వైష్ణవి 400 మీటర్ల రిలేలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైంది. డిసెంబర్ మొదటి వారంలో జార్ఖండ్ రాష్ట్రంలో నిర్వహించే జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొనున్నది. ఈ సందర్భంగా వైష్ణవిని పాఠశాల ప్రిన్సిపాల్ మాలతి, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

సభ్యత్వాన్ని అందజేస్తున్న బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు రాములు

బహుజన్ సమాజ్ పార్టీని అభివృద్ధి చేస్తాం

ఆదిబట్ల, నవంబర్ 17: ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో బహుజన్ సమాజ్ పార్టీని మరింత అభివృద్ధి చేస్తామని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పల్లాటి రాములు అన్నారు. ఆదివారం ఆదిబట్ల మున్సిపాలిటీ పరిధిలోని కొంగరకలాన్ గ్రామంలో బహుజన్ సమాజ్ పార్టీ అసెంబ్లీ కమిటీ ఆధ్వర్యంలో అసెంబ్లీ కన్వీనర్ మహేందర్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు, జనకల్యాణ్ దివస్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో రాబోయో అసెంబ్లీ ఎన్నికలలోపు సభ్యత్వం పూర్తి చేయాలని అన్నారు. కార్యక్రమంలో అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షుడు వంగాల కృష్ణ ప్రసాద్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, మంచాల మండల నాయకులు మల్లన్నతో పాటు నాయకులు పాల్గొన్నారు.

గాంధీ జ్ఞాన్ ప్రతిష్ఠాన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా దశరథగౌడ్

నియామాక పత్రాన్ని అందుకుంటున్న దశరథగౌడ్

పెద్దఅంబర్‌పేట, నవంబర్17: గాంధీ జ్ఞాన్ ప్రతిష్ఠాన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బుర్ర దశరథగౌడ్‌ను నియమిస్తూ సంస్థ చైర్మన్ గున్నా రాజేందర్‌రెడ్డి ఆదివారం ఉత్తర్వులు అందజేశారు. హయత్‌నగర్ పరిధిలోని కుట్లూరులోని గాంధియన్ కాలేజ్ ఆఫ్ ఎడ్యూకేషన్‌లో కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో గాంధీ జ్ఞాన్ ప్రతిష్ఠన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బుర్ర దశరథగౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో యనాల ప్రభాకర్‌రెడ్డి, సుభాష్‌చంద్ర, చైతన్యరెడ్డి, సూర్యతేజనాయుడు, శ్రీకాంత్, శేఖర్ పాల్గొన్నారు.

దేవాలయాల అభివృద్ధికి కృషి



విరాళం అందజేస్తున్న దేవాలయ కమిటీ సభ్యుడు గోపాల్

షాబాద్, నవంబర్ 17 : దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తామని దేవాలయ కమిటీ సభ్యులు దోనూరి గోపాల్, సుధాకర్‌రెడ్డి అన్నారు. షాబాద్ మండలంలోని సాయిరెడ్డి గూడ మల్లన్న దేవాలయ అభివృద్ధికి ఆలయ కమిటీ సభ్యుడు దోనూరు గోపాల్ ఆదివారం రూ.31లక్షలు విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచులు లక్ష్మయ్య, సులోచన శేఖర్‌రెడ్డి, లింగం, ఆలయ కమిటీ సభ్యులు శంకరయ్య, సాయిరెడ్డి, అశోక్, గోపాల్‌రెడ్డి, యాదయ్య, వెంకట్‌రెడ్డి, శ్రీశైలం పాల్గొన్నారు.

రైతుల జోలికి వస్తే ఊరుకునేది లేదు

కందుకూరు. నవంబర్ 17 : రాష్ట్ర ప్రభుత్వం ఫోర్త్ (వ్యూచర్) సిటీ పేరిట రైతులకు సమాచారం ఇవ్వకుండా ఎలా సర్వే నిర్వహిస్తారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నియోజకవర్గ ఇన్‌చార్జి అందెల శ్రీరాములు యాదవ్ ప్రశ్నించారు. శనివారం అధికారులు రాచులూరు, బేగంపేట్ గ్రామాల్లో రైతులకు సమాచారం ఇవ్వకుండానే వారి పొలాల్లో సర్వే నిర్వహించడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రైతుల జోలికి వస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. న్యాయ పరంగా రైతుల పక్షాన పోరాడి అండగా ఉంటామని తెలిపారు. కోట్ల రూపాయలు విలువ చేసే భూములను లాక్కొని నామమాత్రం ధరను చెల్లించిడం సమంజసం కాదన్నారు. రైతులతో సమావేశం ఏర్పాటు చేసి అంగీకరించిన అనంతరం భూములను తీసుకొని ఫోర్త్ సిటీకి రోడ్డు ఏర్పాటు చేయాలని కోరారు. అధికారులు, రైతుల, ప్రభుత్వం మధ్య సమన్వయకర్తలుగా ఉండాలని సూచించారు. రైతులను ఇబ్బందులకు గురిచేయవద్దని పేర్కొన్నారు.

వారాంతపు సాంస్కృతిక ప్రదర్శనల్లో భాగంగా ఆదివారం మాదాపూర్‌లోని శిల్పారామంలో నృత్యకారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పద్మభూషణ్ వెంపటి చినసత్యం జయంతోత్సవాన్ని పురస్కరించుకుని వారి శిష్య బృందం నృత్య ప్రదర్శనలతో నివాళులర్పించారు. - కొండాపూర్

ఒక సెంటర్‌కు బదులు మరో సెంటర్ కు..

పోలీసు వాహనంలో పరీక్షా కేంద్రం వద్ద దింపిన ఏసీపీ శ్యామ్‌సుందర్, ఇన్‌స్పెక్టర్ పిడమర్తి నరేశ్

మలక్‌పేట, నవంబర్ 17: గ్రూప్-3 పరీక్ష రాసేందుకు వచ్చి పొరపాటున మరో సెంటర్‌కు వెళ్లి బాధపడుతున్న ఓ బాలింతను పోలీసు వాహనంలో తీసుకెళ్లి సకాలంలో పరీక్షా కేంద్రం వద్ద దింపి మానవత్వాన్ని చాటుకున్నారు సౌత్ ఈస్ట్ జోన్ ఏసీపీ(మలక్‌పేట) ఏసీపీ శ్యాంసుందర్, ఇన్‌స్పెక్టర్ పిడమర్తి నరేశ్ . వివరాల్లోకి వెళ్తే ఆదివారం దిల్‌సుఖ్‌నగర్‌లో గ్రూప్-3 పరీక్ష రాసేందుకని ఓ తల్లి పసిగుడ్డుతో వచ్చిన బాలింతకు న్యూ నోబుల్ డిగ్రీ కళాశాలలో సెంటర్ పడింది. తన సెంటర్ వద్దకు కాకుండా పొరపాటున మరో సెంటర్ నోబుల్ డిగ్రీ కళాశాల వద్దకు చేరుకుంది. గమనించిన మలక్‌పేట ఏసీపీ శ్యాంసుందర్, ఇన్‌స్పెక్టర్ పిడమర్తి నరేశ్ బాలింతను, పోలీసు వాహనంలో ఎక్కించి న్యూ నోబుల్ కళాశాల సెంటర్‌వద్ద సకాలంలో దింపారు. దీంతో ఆమె పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

బైక్‌ను ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు.. ఒకరికి గాయాలు

కొత్తూరు, నవంబర్ 17: ఆర్టీసీ బస్సు ఢీకొని బైక్ వెళ్తున్న ఓ యువకుడికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ ఘటన కొత్తూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం జరిగింది. స్థానికుల వివరాల ప్రకారం.. ఇంజాపూర్‌కు చెందిన ప్రణయ్, విజయ్, ఇద్దరు స్నేహితులు. అయితే మరో స్నేహితుడిని కలిసేందుకు అయ్యప్ప టెంపుల్ వద్దకు వచ్చారు. స్నేహితుడిని కలిసి తిరిగి వెళ్తున్న క్రమంలో విజయలక్ష్మి బస్టాప్ వద్దకు వచ్చారు. మహేశ్వరం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు అప్జల్‌గంజ్ నుంచి కన్హా శాంతి వనం వెళ్తున్నది. పాత నేషనల్ హైవే 44 నుంచి విజయలక్ష్మి వైపు స్పీడ్‌గా మళ్లింది. అప్పుడే అయ్యప్ప టెంపుల్ వైపు నుంచి వస్తున్న ఇద్దరు బస్సును ఢీకొట్టారు. దీంతో బైక్ నడుపుతున్న ప్రణయ్‌కు తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడ్డ ప్రణయ్‌ను ఆస్పత్రికి తరలించారు.

విశ్వబ్రాహ్మణ సంఘం గ్రామ అధ్యక్షుడిగా విశ్వరూపాచారి

మాడ్గుల, నవంబర్ 17: మాడ్గుల మండల విశ్వబ్రాహ్మణ సంఘం ముఖ్య సలహాదారులు భూపేశ్‌చారి ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో ఇర్విన్ గ్రామ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడిగా కాసోజు విశ్వరూపాచారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా కె.జంగాచారి, యాదయ్యచారి, కోశాధికారిగా జంగాచారి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మహేంద్రచారి, సలహాదారులుగా రఘువాచారి, బ్రహ్మచారి, నర్సింహచారి, ఉపాధ్యక్షులుగా శ్రీనివాసాచారి, ప్రచార కమిటీ చైర్మన్‌గా చంద్రయ్యచారిలను ఎన్నుకున్నారు. అనంతరం శ్రీవిరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి చైర్మన్‌గా యాదయ్యచారిని, పూజారిగా కనకచారిని, యూత్ ప్రెసిడెంట్‌గా జనార్దనాచారి, ఉపాధ్యక్షులుగా సాయిచారి, శివేశ్వర్ చారి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా యుగంధర్ ఆచారి, సభ్యులుగా రాకేశ్, పరిపూర్ణచారి, సుశీల్, తరుణ్, బ్రహ్మచారి, రమేష్, శివ, శేఖర్, నాగచారిలను ఎన్నుకున్నారు.

కమిటీ అధ్యక్షుడితో సంఘం నాయకులు

కాలనీలో డెయిరీ ఫామ్ ఏర్పాటు చేయొద్దు

సమావేశంలో మాట్లాడుతున్న సంక్షేమ సంఘం నాయకులు

వనస్థలిపురం, నవంబర్ 17 : తమ కాలనీలో పశువుల డెయిరీ ఫామ్ ఏర్పాటుకు చేస్తున్న ప్రయత్నాలను విరమించుకోవాలని బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ గాయత్రీనగర్ ఫేస్4 కాలనీవాసులు కోరారు. ఆదివారం కాలనీలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఈ మేరకు తీర్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొంతమంది ప్రైవేటు వ్యక్తులు తమ కాలనీలో డెయిరీ ఫామ్ పెట్టేందుకు యత్నిస్తుండగా కాలనీవాసులు అభ్యంతరం చెప్పగా వారిని దుర్భాషలాడుతూ దురుసుగా ప్రవర్తించారన్నారు. వారిపై అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. పశువుల కొట్టం ఏర్పాటు చేస్తే ప్రజలు ఎన్నో రకాలుగా అవస్థలు పడతారన్నారు. దోమలు విపరీతంగా పెరిగి డెంగీ లాంటి రోగాల బారిన పడే ప్రమాదం ఉందన్నారు. డ్రైనేజీ వ్యవస్థ దెబ్బతినడంతోపాటు, మురుగునీటి సమస్య తలెత్తుతుందన్నారు. కాలనీలో దుర్వాసన వస్తదని తెలిపారు. అధికారులు, నాయకులు తమ కాలనీపై దృష్టిపెట్టాలని కోరారు.

మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్‌గా కృష్ణనాయక్

కందుకూరు, నవంబర్ 17 : మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్‌గా కందుకూరు మండల పరిధిలోని పెద్దమ్మ తండాకు చెందిన సభావత్ క్రిష్ణనాయక్‌ను నియమిస్తూ నియామకపత్రాన్ని మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్ ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డు బలోపేతానికి కృషి చేయాలని కోరారు. పార్టీ కోసం పని చేసిన వారి సేవలను గుర్తించి ప్రాతినిధ్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు బొక్క జంగారెడ్డి, ఏనుగు జంగారెడ్డి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి, నాయకులు సత్యనారాయణ, శ్రీధర్ ముదిరాజ్, విష్ణువర్ధన్‌రెడ్డి, గణేశ్, మంద సాయి లు, చంద్రశేఖర్, చెన్నారెడ్డి, లచ్చానాయక్, నరేందర్ నాయక్, యుగేందర్, మదన్‌పాల్‌రెడ్డి, వత్తుల రఘుపతి, పాం దురంగారెడ్డి, లాజర్, మహేందర్, రహీమ్ పాల్గొన్నారు.